తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | ఆదివారం-10- ఆగస్టు - 2025 | సంపుటి : 3 | సంచిక : 75 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

## తెలంగాణలో ఎన్టీపీసీ రూ.80,000 కోట్ల
# పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు

- సీఎం రేవంత్‌తో ఎన్టీపీసీ చైర్మన్ భేటీ
- రూ.80,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక
- 6,700 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులు
- పర్యావరణ పరిరక్షణతోపాటు ఉపాధి అవకాశాలు
- భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి లాభాలు
- ప్రభుత్వం నుండి పూర్తి సహకారం హామీ
- రిజర్వాయర్లు, జలాశయాల వినియోగానికి అనుకూల వాతావరణం

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

తెలంగాణకు ఎన్‌టీజీసీ పెద్ద గుడ్ న్యూస్ చెప్పింది. విద్యుత్ ఉత్పత్తి రంగంలో దే శంలోనే అగ్రగామి అయిన ఎన్టీపీసీ.. తెలంగాణ రాష్ట్రం లో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైం ది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయింది. జూబ్లీహి ల్స్‌లోని సీఎం రేవంత్ నివాసంలో జరిగిన ఈ భేటీలో తమ భవిష్యత్ ప్రణాళికలను సింగ్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి పెట్టేం దుకు ఆసక్తి చూపుతున్నట్లు ఎన్టీపీసీ తెలిపింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్ (నీటి మీద తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్లు) ద్వారా తెలంగా ణలో సుమారు 6,700 మెగావాట్ల ఉత్పత్తి సాధ్యమని

మిగతా 2లో





# కోదాడ కేంద్రానికి జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు

- కె.ఆర్.ఆర్ కళాశాల సమీపంలోని 19.12 ఎకరాలలో శాశ్వత భవనం ఏర్పాటు
- భవన నిర్మాణానికి యాభై కోట్లు మంజూరు
- గ్రామీణ ప్రతిభావంతులకు ఉచిత నాణ్యమైన విద్య
- ఫలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి
- కోదాడ నియోజకవర్గ ప్రజలకు తీపి కబురు

**కోదాడ,తెలంగాణ ముచ్చట్లు:**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్నా వెనుకబడిపోతున్న విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించేందుకు కోదాడ నియోజకవర్గ కేంద్రంలో జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు అయింది.స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావ తి రెడ్డి అభ్యర్థన మేరకు, రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి యాభై కోట్ల నిధులతో కోదాడ కేంద్రంలో ఈ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని పట్టుబట్టి సాధించారు.

మిగతా 2లో

## ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్‌కు బండి సంజయ్ ఓపెన్ ఛాలెంజ్

- కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ చేశారని బండి సంజయ్ ఆరోపణ
- ప్రమాణానికి సిద్ధమని కేటీఆర్‌కు సవాల్
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పర రక్షణలో ఉన్నాయన్న విమర్శ
- కాళేశ్వరం రిపోర్ట్‌పై ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రశ్న
- ఫోన్ ట్యాపింగ్ విచారణను సీబీఐకి అప్పగించాలన్న డిమాండ్
- ఆరు వేలకు పైగా ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయని ఆరోపణ

2లో







# హైదరాబాద్‌లో కుండపోత వర్షం



- శనివారం రాత్రి నగరంలో క్లౌడ్ బర్స్ట తరహా భారీ వర్షం
- ఎల్‌బీ నగర్ నుంచి గచ్చిబౌలి వరకు పలు ప్రాంతాల్లో జలమయం
- ట్రాఫిక్ జామ్‌తో నగర రహదారులు స్థంభనం
- జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్, టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు
- లోతట్టు ప్రాంతాల ప్రజలకు అప్రమత్తం సూచనలు

2లో

## బీజేపీ-బీఆర్ఎస్ గుప్త ఒప్పందం ఉంది

### టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ విమర్శ

- బండి సంజయ్ పదవి తొలగింపు బీజేపీ-బీఆర్ఎస్ ఒప్పందం భాగం
- బీసీ నాయకత్వ హక్కులు కిషన్‌రెడ్డి లాక్కున్నారన్న ఆరోపణ
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపికకు సర్వే కొనసాగింపు
- సిట్టింగ్ ఎమ్మెల్యే మరణం తర్వాత పోటీ పెట్టే సాంప్రదాయం కేసీఆర్ భంగం

2లో



## ఆపరేషన్ సిందూర్'లో పాక్ యుద్ధవిమానాలు కూల్చివేశాం

### ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్

- పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్'
- ఆరు యుద్ధవిమానాలు, డ్రోన్లు, క్షిపణులు నేలమట్టం
- సీడీఎస్, అజిత్ డొభాల్ కీలక పాత్ర
- రాజకీయ సంకల్పంతో విజయవంతమైన ఆపరేషన్
- ఆపరేషన్‌పై కాంగ్రెస్ ప్రశ్నలు, పాక్ ఖండన



**న్యూఢిల్లీ: , (తెలంగాణ ముచ్చట్లు)**

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో వాయుసేన కీలక పాత్ర పోషించిం దని ఎయిర్‌చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. దాయాది దేశానికి చెందిన ఓ పెద్ద విమానం సహా 6 యుద్ధవిమానాలను నేలకూల్చామని చెప్పారు. ఉపరితలం నుంచి గగనతల లక్ష్యాలపై జరిపిన దాడుల్లో ఇదే అతి పెద్దదని పేర్కొన్నారు. బెంగళూరులో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో అమర్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. ఆప రేషన్ సిందూర్ ద్వారా పాక్ వైమానిక సామర్థ్యాన్ని దెబ్బతీశామన్నారు. పలు ఎఫ్16ఎస్ యుద్ధ విమానాలను నేల కూల్చడంతోపాటు, ఒక హ్యాంగర్‌ను కూడా ధ్వంసం చేశామని తెలిపారు. అదేవిధంగా ఒక పెద్ద విమానాన్ని కూడా కూల్చివేసినట్టు వెల్లడించారు. మానవ రహిత వైమానిక వాహనాలు సహా డ్రోన్లు, క్షిపణులను కూడా నేల మట్టం చేశామని, అవి భారత భూభా గంలోనే కూలిపోయాయని తెలిపారు. ప్రధానంగా సుక్కూర్ వైమానిక స్థా వరంపై జరిపిన దాడిలో యూఏవీ హ్యాంగర్, రాడార్ వ్యవస్థను ధ్వంసం చేసినట్టు తెలిపారు.

మిగతా 2లో

## ట్రంప్ టారిఫ్ విధానంపై ఆర్థికవేత్తల తీవ్ర హెచ్చరికలు

- భారత్‌పై 50% సుంకాల నిర్ణయంపై ప్రపంచ వ్యాప్తంగా విమర్శలు
- ట్రంప్ విధానం పేకమేడలా కూలిపోతుందన్న స్టీవ్ హాంకీ వ్యాఖ్య
- అమెరికా వాణిజ్య లోటు పెరుగుదలపై ఆందోళనలు
- సుంకాల ప్రభావం వస్త్ర, సముద్ర, తోలు ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూలం
- చైనా, రష్యా నుండి అమెరికా చర్యలపై ఘాటు ప్రతిస్పందనలు

2లో



## ట్రంప్ సుంకాల ముప్పు

### భారత ఫార్మా, ముఖ్యంగా హైదరాబాద్ పరిశ్రమ ఆందోళనలో

- ఫార్మా రంగానికి తాత్కాలిక సుంక మినహాయింపు
- 18 నెలల్లో 250% సుంకాల హెచ్చరిక
- జెనరిక్ ఔషధాల్లో అమెరికాకు భారత్ ఆధిక్యం
- సుంకాల వల్ల ఆదాయం, లాభదాయకతకు గండిపాటు

**న్యూఢిల్లీ: , (తెలంగాణ ముచ్చట్లు)**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50ు సుంకాలతో భారత ఎగుమతి రంగాలు బెంబేలెత్తిపో తున్నా యి. అయితే, అమెరికాలో చవకగా ఔషధాలు లభించడం లో కీలకపాత్ర పోషిస్తున్న భారత ఫార్మా రంగానికి మాత్రం సుంకాల నుంచి మినహాయించారు. ఫార్మా సహా పలు రంగాలకు ఇచ్చిన మి నహాయింపుపై సమీక్ష జరుగుతోం దని, అవసరమైతే వీటినీ సుంకాల పరిధిలో చేరుస్తామని ట్రంప్ ఇప్ప టికే స్పష్టం చేశారు. పైగా, ఫార్మాపై



సుంకాలను వచ్చే 18 నెలల్లో 250 శాతానికి పెంచుతామని హెచ్చరిం చారు. ప్రస్తుతానికి ఊరట లభిం చినప్పటికీ, భవిష్యత్‌లో అమెరికా అధ్యక్షుడి నిర్ణయం ఎలా ఉండనుం దోనని మన ఫార్మా రంగం,

మిగతా 2లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## తెలంగాణలో ఎన్టీపీసీ రూ.80,000 కోట్ల
# పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)



సంస్థ ప్రతినిధులు వివరించారు.
ఈ తరహా ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ఎన్టీపీసీ స్పష్టం చేసింది. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను ఈ తరహా ప్రాజెక్టు లు అందిస్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతినిధులు వివరించారు.
పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడుతున్న తెలంగాణకు, ఈ పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి ఎన్టీపీసీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు అనువైన వనరులుగా మారనున్నాయని నిపుణులు భావిస్తున్నారు.

# కోదాడ కేంద్రానికి జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

కోదాడ కేంద్రంలోని బాలాజీనగర్ ప్రాంతంలో ఉన్న కె.ఆర్.ఆర్ కళాశాల సమీపంలో 19.12 ఎకరాల విస్తీర్ణంలో ఈ జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటుకానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామీణ భారతాన్ని అక్షరాస్యతలో అగ్రగామిగా నిలపడానికి దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 1986లో జవహర్ నవోదయ విద్యాలయాల వ్యవస్థను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఉచితంగా నాణ్యమైన విద్యతో పాటు, ఉచిత భోజనం, వసతి, పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందించడంతో భారతదేశాన్ని అక్షరాస్యతలో ముందుండేలా చేయాలని రాజీవ్ గాంధీ సంకల్పించారని ఆయన గుర్తుచేశారు.గ్రామీణ భారతంలో ప్రతిభ ఉన్నా చదువుకు అవకాశాలు లేని విద్యార్థులను ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేసే ఈ విద్యాసంస్థలు ఇప్పటివరకు అద్భుతమైన ఫలితాలు సాధించాయని తెలిపారు. అటువంటి ప్రతిష్ఠాత్మకమైన జవహర్ నవోదయ విద్యాలయాన్ని కోదాడలోకి తెచ్చినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి అభినందనీయమని ఈ ప్రాంత విద్యావేత్తలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్‌కు బండి సంజయ్ ఓపెన్ ఛాలెంజ్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన ఫోన్‌ను మాజీ మంత్రి కేటీఆర్.. ట్యాపింగ్ చేయించారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌పై ప్రమాణానికి సిద్ధమని.. ఏ గుడికి రమ్మంటారో కేటీఆర్ టైమ్, డేట్ చెప్పాలని బండి సంజయ్ సవాల్ విసిరారు. కేంద్రమంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నీకు నేను రక్ష.. నాకు నువ్వు రక్ష అని స్నేహంలో ఉన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను బీఆర్ఎస్ ప్రశ్నించడం లేదు. కేటీఆర్ సోదరి కవితనే.. తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై నేను ప్రమాణానికి సిద్ధం. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని కేటీఆర్ ప్రమాణం చేస్తాడా?. నా సవాల్‌కు కేటీఆర్ సిద్ధమా?. మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు బీఆర్ఎస్‌ను వదిలేసి బయటికి రావాలి. కాళేశ్వరం రిపోర్ట్ వచ్చాక ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అని ప్రశ్నించారు.
సిట్ అధికారులకి నా దగ్గర ఉన్న ఆధారాలు ఇచ్చాను. సిట్ అధికారులు నిజాయితీపరులు. కానీ పరిమితులు తక్కువగా ఉన్నాయి. కానీ ప్రభుత్వంపై నమ్మకం లేదు. ఫోన్ ట్యాపింగ్ విచారణను సీబీఐకి అప్పగించండి. దాదాపు ఆరు వేలకు పైగా ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయి. ప్రభాకర్ రావు ఐజీ అని తప్పుడు సమాచారం కేంద్రానికి ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని ఆయనను విచారణకి పిలుస్తారా?. ఎస్ఐబీ దేని కొసం పనిచేయాలి.. కేవలం మావోయిస్టుల కోసం పని చేయాలి. మావోయిస్టు సానుభూతిపరులుగా మా పేర్లు పోలీసులకు పంపారు. ఇలా ఫోన్లు ట్యాపింగ్ చేస్తారా?. హరీష్ రావు, కవిత ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయి. వారిని కూడా విచారణకి పిలవాలి అని వ్యాఖ్యలు చేశారు.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



హైదరాబాద్‌ను మరోసారి భారీ వర్షం ముంచెత్తింది. నగరంలో మళ్లీ కుండపోత వర్షం కురుస్తోంది. శనివారం రాత్రి సమయంలో భారీ వర్షంతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. క్లౌడ్ బరస్ట్ అయిన తీరులో భారీ వర్షం పడుతోంది. దీంతో జీహెచ్ఎంసీ, హైడ్రా సిబ్బంది అప్రమత్తమయ్యారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచించారు. ఎల్‌బీ నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, అబ్దులాపూర్‌మెట్, నాగోల్, దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురి, కొత్తపేట్, సరూర్‌నగర్, మీర్‌పేట్‌లో భారీ వర్షం కురుస్తోంది. పంజాగుట్ట, బంజారాహిల్స్, ఖైరతాబాత్ తదిదర ప్రాంతాల్లో కుండపోతగా వర్షం పడుతోంది. హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్ లాంటి ప్రాంతాల్లో భారీ వర్షం పడటంతో హెవీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.
జీహెచ్ఎంసీలో కంట్రోల్ రూమ్, టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు. లోతట్టు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని..గంటకు 3040 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది.

**హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద నీరు**

హుస్సేన్ సాగర్‌కు వరద నీరు భారీగా చేరుతోంది. హుస్సేన్ సాగర్ నాలా పరిధిలోని కాలనీలకు అధికారులు అలర్ట్ జారీ చేశారు. వరద ఉధృతి పెరుగుతుండటంతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కవాడిగూడ, గాంధీ నగర్, అరవింద్‌నగర్, సబర్మతినగర్ వాసులను అధికారులు అప్రమత్తం చేశారు.

# బీజేపీ-బీఆర్ఎస్ గుప్త ఒప్పందం ఉంది

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీజేపీకాంగ్రెస్ రెండు ఒకటేనని, అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు నత్తనడకన సాగుతుందన్న కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటరిచ్చారు. అసలు బీజేపీబీఆర్ఎస్ ఒప్పందంలో భాగంగానే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారన్నారు. సికింద్రాబాద్ ఎంపీ టిక్కెట్‌ను ఒక బీసీ నుంచి, రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీ నుంచి కిషన్‌రెడ్డి లాక్కున్నారన్నారు.
ఇక జూబ్లీహిల్స్‌శాసనసభ ఉప ఎన్నికలో భాగంగా తమ అభ్యర్థి గురించి ఇంకా సర్వే జరుగుతుందని ఆయన తెలిపారు. నోటిఫికేషన్ వచ్చాకే అభ్యర్థి ఎంపిక ఉంటుందన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోతే పోటీ పెట్టకుండా ఉండే సాంప్రదాయాన్ని కేసీఆర్ బ్రేక్ చేశారన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో తమ గెలుపు నల్లేరు మీద నడకేనని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

**అదే మా తపన**

లోకల్ బాడీ ఎన్నికల అంశానికి సంబంధించి కాంగ్రెస్ మంచి సమన్వయంతో ఉందన్నారు మహేస్ గౌడ్. రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలకు వెళ్లాలనేది తమ తపన అని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లో ఇస్తున్న ముస్లిం రిజర్వేషన్లను తెలంగాణలో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. జనహిత పాదయాత్ర తనదని,కొందరు ప్రచారం చేస్తున్నట్లుగా ఆ పాదయాత్ర తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ది కాదన్నారు. తమ ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఆమోదించాకే ఆ పాదయాత్రను ప్రారంభించామన్నారు.



# ఆపరేషన్ సిందూర్’లో పాక్ యుద్ధవిమానాలు కూల్చివేశాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన కొన్ని వీడియోలను ప్రదర్శించి.. పాక్‌లోని సుక్కూర్ వైమానిక స్థావరం లో దాడి తర్వాత నెలకొన్న పరిస్థితిని వివరించారు. సర్గోధా స్థావరంలోని ఎఫ్16ఎస్ యుద్ధ విమానాలపై జరిపిన దాడి గురించి వివరిస్తూ.. తన రిటైర్మెంట్‌కు ముందు లభించిన అవకాశంగా పేర్కొన్నా రు. ఇటీవల భారత ప్రభుత్వం సేకరించిన ఎస్400 రక్షణ వ్యవస్థ గేమ్ చేంజర్ వంటిదన్నారు. పాక్ యుద్ధ విమానాలు, మానవ రహిత విమానాలను ఈ వ్యవస్థ బలంగా ఎదుర్కొంటుందని తెలిపారు. అంతేకాదు.. అసలు భారత వైమానిక రక్షణ వ్యవస్థలోకి పాక్ చొరబడే అవకాశం కూడా ఉండదన్నారు.

**సీడీఎస్‌తో అనేక మార్పులు**

సైనిక కార్యకలాపాలలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) పదవి అనేక మార్పులు తీసుకువచ్చిందని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. సీడీఎస్ అన్ని వేళలా అందుబాటులో ఉండి.. తమకు ఎన్నో సూచనలు చేస్తున్నారన్నారు. అనేక విషయాలను కలిసి చర్చించినట్టు తెలిపారు. అదేవిధంగా ‘ఆపరేషన్ సిందూర్’లో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దొభాల్ కీలక పాత్ర పోషించారని చెప్పారు. భద్రతా దళాలు, ఇతర ఏజెన్సీలు సంయుక్తంగా ముందుకు నడిచేందుకు దోహద పడ్డారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత వైమానిక శక్తి సామర్థ్యం అందరికీ తెలిసిందన్నారు.

**అందుకే స్వేచ్ఛగా..!**

‘ఆపరేషన్ సిందూర్’ విషయంలో కేంద్రం సుస్పష్టమైన రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించిందని అమ ర్ ప్రీత్ సింగ్ అన్నారు. అందుకే ఆపరేషన్ విజయవంతమైందన్నారు. వైమానికదళంపై ఎలాంటి నిబంధనలు పెట్టలేదని, తాము స్వేచ్ఛగా పని పూర్తి చేశామన్నారు. ‘‘సైనిక దళాలపై ఎలాంటి నిబంధనలు పెట్టలేదు. స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మేం స్వేచ్ఛగా వ్యవహరించాం. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకున్నాం. పక్కా ప్రణాళికలు రూపొందించుకున్నాం. రాజకీయ సంకల్పం సుస్పష్టంగా ఉండడం మరింత కలిసి వచ్చింది. అందుకే ఆపరేషన్ సిందూర్ విజయవంతమైంది’’ అని అన్నారు.

ఏ ఒత్తిడి పనిచేసింది?: కాంగ్రెస్
ఒక్క విమానాన్నీ కూల్చలేదు
**భారత్‌ది అసంబద్ధ వాదన: పాక్**

‘ఆపరేషన్ సిందూర్’లో పాకిస్థాన్‌కు చెందిన ఆరు విమానాలను కూల్చివేశామన్న భారత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ వ్యాఖ్యలను పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తోసిపుచ్చారు. ఆ వాదనలో పసలేదని, అదొక అకాల, అసంబద్ధమైన వాదనని ఎదురు దాడి చేశారు. తాము ఒక్క విమానాన్నీ నష్టపోలేదంటూ నమ్మించే ప్రయత్నం చేశారు. అంతేకాదు.. స్వ తంత్ర ధ్రువీకరణ కోసం ఇరు దేశాల విమానాల జాబితాను బహిరంగ పరుద్దామని సలహా ఇచ్చా రు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’లో పోస్టు చేశారు.

# ట్రంప్ టారిఫ్ విధానంపై ఆర్థికవేత్తల తీవ్ర హెచ్చరికలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



‘‘ఏళ్ల తరబడి కొన్ని దేశాలు అమెరికా నుంచి ప్రయోజనం పొందాయి..! ఇప్పుడు ఆ దేశాల నుంచి బిలియన్ డాలర్లు వెనక్కి వస్తాయి’’ ట్రూత్ సోషల్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పోస్టు ఇది..! ఇలా అమెరికా ఖజానాను నింపడానికి ఏ దేశానికి ఎంత టారిఫ్ విధించాలంటూ లెక్కలేసుకుంటూ ట్రంప్ ఓ గాలి మేడను నిర్మిస్తున్నారని, ఈ ధోరణితో అది పేక మేడలా కూలిపోయే ప్రమాదముందని ఆర్థికవేత్త, జాన్ హాప్కిన్స్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ స్టీవ్ హాంకీ హెచ్చరించారు. భారత్‌పై ట్రంప్ 50% సుంకాలు విధించడంపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో హాంకీ విశ్లేషణతో అమెరికా భవిష్యత్‌కు ఇబ్బందులు తప్పవనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రొఫెసర్ హాంకీ శనివారం ఓ జాతీయ వార్తాసంస్థతో మాట్లాడుతూ.. ట్రంప్ టారిఫ్ పూర్తిగా అర్థరహితమన్నారు. ‘‘నెపోలియన్ చెప్పినట్లు ఆయన(ట్రంప్) ధోరణి తనను తానే నాశనం చేసుకునేట్లుంది. భారత్ విషయంలో ప్రధాని మోదీ, విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కాస్త ఓపికపడితే చాలు. ట్రంప్ పేకమేడ త్వరలోనే కూలిపోతుంది’’ అని హాంకీ వ్యాఖ్యానించారు. అమెరికన్లు సంపాదన కంటే ఎక్కువ ఖర్చు చేస్తున్నారని, దాంతో వాణిజ్య లోటు పెరుగుతోందని గుర్తుచేశారు. ‘‘ట్రంప్ విధిస్తున్న సుంకాల ప్రభావం వస్త్రపరిశ్రమ, సముద్ర ఉత్పత్తులు, తోలు ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూలంగా ఉంటుంది’’ అని ఆయన వివరించారు. చైనా రాయబారి షు ఫెహోంగ్ కూడా అమెరికా సుంకాలు ప్రపంచ వాణిజ్య సంస్థ(డబ్ల్యూటీవో) నిబంధనలకు విరుద్ధమన్నారు. అటు రష్యా కూడా అమెరికా చర్యలను తీవ్రంగా విమర్శించింది. ట్రంప్ మాత్రం తన చర్యలు అమెరికా స్టాక్ మార్కెట్లకు బూస్ట్ ఇస్తున్నాయని, కోర్టు గనక సుంకాలకు వ్యతిరేకంగా తీర్పునిస్తే.. 1929 నాటి మహామాంద్యం తప్పదంటున్నారు.

# ట్రంప్ సుంకాల ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఔషధ తయారీ పరిశ్రమ ఆందోళన చెందుతోంది.

**జెనరిక్ ఔషధాల్లో 35 శాతం మనవే..**

ఒకవేళ ట్రంప్ ఔషధాలనూ సుంకాల పరిధిలోకి తెస్తే, మన ఫార్మా పరిశ్రమ కూడా 50 శాతం సుంకం చెల్లించేందుకు సిద్ధమవ్వాల్సిందే.

ఇదే గనుక జరిగితే, మన ఔషధ కంపెనీల ఆదాయం 510 శాతం మేర తగ్గే ప్రమాదం ఉందని ఎస్‌బీఐ తాజా నివేదిక అంచనా వేసింది. ఎందుకంటే, అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మాస్యూటికల్ మార్కెట్. ఆ దేశానికి అత్యధికంగా (35 శాతం) జెనరిక్ ఔషధాలు సరఫరా చేసేది మనమే. గత ఆర్థిక సంవత్సరంలో మన ఫార్మా మొత్తం ఎగుమతుల్లో అమెరికా వాటాయే దాదాపు 40 శాతం. ముఖ్యంగా పెద్ద కంపెనీల ఆదాయంలో అమెరికాకు ఎగుమతుల ద్వారా సమకూరే వాటా 4050 శాతం వరకు ఉంది. సుంకాల భారాన్ని కస్టమర్ల పైకి బదిలీ చేయలేక మన ఔషధ సంస్థల పోటీ సామర్థ్యం తగ్గిపోతుందని, దాంతో ఆదాయాలతో పాటు లాభదాయకతకూ గండిపడే అవకాశం కనిపిస్తోంది.

**అమెరికా వినియోగదారులకే నష్టం: ఫార్మెక్సిల్**

భారత ఫార్మాపై సుంకాలు విధిస్తే, అమెరికాకే నష్టమని ఫార్మెక్సిల్ చైర్మన్ నమిత్ జోషీ అన్నారు. దీంతో అమెరికా కస్టమర్లు ఔషధాల కోసం అధికంగా చెల్లించాల్సి వస్తుందన్నారు. మన జెనరిక్ ఔషధ తయారీ కంపెనీలు అతి స్వల్ప మార్జిన్లతో వ్యాపారం చేస్తాయని, సుంకాల భారాన్ని వినియోగదారులపైకి బదిలీ చేయడం తప్ప ప్రత్యామ్నాయం లేదన్నారు. స్వదేశంలోనే ఫార్మా రంగాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న అమెరికా అధ్యక్షుడి ఆలోచన ఇప్పటికిప్పుడు సాకారమయ్యేది కాదని, కనీసం 35 ఏళ్ల సమయం పడుతుందన్నారు.



**హైదరాబాద్ ఫార్మాపై అధిక ప్రభావం**

డాక్టర్ రెడ్డీస్, దివీస్ లేబొరేటరీస్, అరబిందో ఫార్మా, నాట్కో ఫార్మా, హెటిరో, ఎంఎస్ఎన్ ఫార్మా, గ్లాండ్ ఫార్మా, గ్రాన్యూల్స్ ఇండియా సహా 800కు పైగా కంపెనీలకు నెలవైన హైదరాబాద్ ఫార్మా పరిశ్రమపై సుంకాలు అధిక ప్రభావం చూపనున్నాయి. అమెరికాకు అత్యధికంగా ఔషధాలు ఎగుమతి చేస్తున్న కంపెనీల్లో హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ రెడ్డీస్, అరబిందో, నాట్కో సహా మరికొన్ని కంపెనీలు ఉన్నాయి. ఈ కంపెనీల ఆదాయాల్లో 40 శాతం వరకు ఒక్క అమెరికా నుంచే వస్తుండటం గమనార్హం. గత ఆర్థిక సంవత్సరం (202425) లో భారత్ నుంచి ఔషధ ఎగుమతులు 9 శాతం వృద్ధి చెందిన 3,000 కోట్ల డాలర్లు (సుమారు రూ.2.5 లక్షల కోట్లు) దాటాయి. అందులో తెలుగు రాష్ట్రాల వాటా 30 శాతం పైమాటే.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక









# అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు..

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇట్టి సమీక్ష లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారూఖీ, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,**

అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు.

గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నామని, అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీ భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.

నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిందని, ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించామని, ఈ నెలలోనే 16, 17 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు పంపాలని, ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పిడిసిఎల్ సీఎండీలు, రెడ్కో విసి&ఎండి ని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు. సమీక్ష లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఖమ్మం కలెక్టరేట్ లో పార్కింగ్ షెడ్ లు సోలార్ ప్యానెళ్లతో నిర్మించినట్లు తెలిపారు. ఆదేశాల మేరకు కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలు, ఇరిగేషన్ భూములు, దేవాదాయ భూముల వివరాలు సమర్పించనున్నట్లు తెలిపారు.

ఈ సమీక్ష లో విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఏడిఇ కమర్షియల్ నాగమల్లేశ్వర రావు, రెడ్కో జిల్లా మేనేజర్ అజయ్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**






ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్వహణను పరిశీలించెందుకు ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి, ట్రాఫిక్ నిర్వహణలో ఉన్న సవాళ్లను మరియు అవకాశాలను గురించి చర్చించారు. ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి మరియు ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి కృషి చేయాలని,ఎంఫోర్సమెంట్ పై దృష్టి పెట్టాలని అదేశించారు. సిసిటివి కెమెరాల విస్తరణ, ట్రాఫిక్ సమస్య, సంఘటన సమయంలో ప్రతిస్పందన, జరిమానాల వసూలు, ట్రాఫిక్ పరికరాలపై సమీక్ష జరిపారు. అదేవిదంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా వ్యక్తిగత సంస్థలు మరియు మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో సరైన పార్కింగ్ స్థలాలను గుర్తించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాల పార్కింగ్ మరియు నిర్వహణను పరిశీలించారు. ఇది కాకుండా, ఇతర ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులపై చర్చించారు.

# పెద్దమందడి బ్రాంచ్ కెనాల్ ద్వారా రైతులకు వెంటనే సాగునీరు అందించాలి

- రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం
- కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఎండగడతాం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరేస్తాం
- పెద్దమందడి మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**





వనపర్తి జిల్లా పెద్దమందడి బ్రాంచ్ కెనాల్ ద్వారా పెద్దమందడి రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పెద్దమందడి మాజీ జడ్పిటిసి రఘుపతి రెడ్డి విమర్శించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దమందడి మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి మాట్లాడుతూ... ఖరీఫ్ సీజన్ కి సంబంధించి పెద్దమందడి మండలంలోని వివిధ గ్రామాల రైతులకు సాగునీరు అందించడంలో స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులు సాగునీరు అందక తీవ్ర ఆవేదన చెందుతున్నారని ఆయన అన్నారు. రైతులు పడుతున్న గోసను చూసి వెంటనే రైతులకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెడుతుందని, కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు ప్రజల్లో ఎండగడతామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వేణు యాదవ్, పెద్దమందడి గ్రామ ప్రెసిడెంట్ సేనాపతి, కుమార్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, వెలటూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లక్ సురేష్, నాగేంద్రం, సింగిరెడ్డి కురుమూర్తి, రఘు వర్ధన్ రెడ్డి, చెన్నయ్య, పానుగంటి సురేష్, వి.అంజి, తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో రాఖీ సంబురాలు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**







స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో రక్షాబంధన్ సంబురాలు శనివారం ఆనందోత్సవాలతో నిర్వహించారు. పాఠశాల విద్యార్థులలో బాలికలు తమ తరగతి బాలుర ముంజేతికి రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించి తమ ఆత్మీయతను చాటుకున్నారు. సోదర ప్రేమకు ప్రతీకగా నిలిచిన రాఖీ పౌర్ణమి వేడుకలను పాఠశాలలో ప్రతి తరగతిలో హుషారుగా నిర్వహించారు. విద్యార్థుల్లో సోదర భావాన్ని పెంపొందించడానికి నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థులలో నూతన ఉత్తేజాన్ని నింపాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో సహోదర భావాన్ని పెంపొందించడానికి ఈ వేడుకలను నిర్వహించామని తెలిపారు. పురాణాల కాలం నుండి రక్షాబంధన్ ఉత్సవాలకు మన దేశంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఏ దేశంలోనూ లేని వేడుకలు అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములు నిత్యం రక్షణ కల్పించడానికి, శ్రేయస్సును ఆకాంక్షించడానికి ఉత్సవాలు జరుపుకునే సాంప్రదాయం ప్రతి ఒక్కరిని ప్రభావితం చేస్తుందని తెలిపారు.అమ్మ పదంలోని 'అ' నాన్న పదంలోని 'న్న' కలిసి అన్నగా తమ సోదరీమణులకు నిత్యం రక్షణ కవచంగా నిలుస్తున్న సాంప్రదాయ సంబంధ బాంధవ్యాలు మన సమాజం విలువను దశదిశలా చాటి చెప్తున్నాయని పేర్కొన్నారు. ఈ రక్షాబంధన్ వేడుకలలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# రాఖీ పౌర్ణమి సందర్భంగా మార్కండేయ స్వామి కళ్యాణ మహోత్సవం

**తెలంగాణ ముచ్చట్లు, జోగులాంబ గద్వాల:**

రాజోలి మండల కేంద్రంలో భక్త మార్కండేశ్వర స్వామి దేవాలయం నందున భద్రావతి సమేత బహు నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడింది పద్మశాలి కుల బంధువుల ఆధ్వర్యంలో పూజ లో పాల్గొనడం వారి కుటుంబ సభ్యులు వారి మహేష్ దంపతులు కుమార్తె తేజ గురు స్వామి భక్తులు ఈ యొక్క కార్యక్రమం నిర్వహించబడింది అదే విధంగా ఆలయ అర్చకులు బసవరాజు మంజునాథ అడవి స్వామి వేద మంత్రములతో స్వామివారికి పంచామృత అభిషేకాలు యజ్ఞోపవీత ధారణ స్వామివారి కళ్యాణము మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది పరమ పవిత్రమైనటువంటి తుంగభద్రా అన్నది జలము తెచ్చి స్వామివారిఅభిషేకం చేయడం కూడా జరిగింది అలాగే భక్తులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది



# నాచారం కార్పొరేటర్ నివాసంలో రాఖీ పండుగ వేడుకలు

**నాచారం, తెలంగాణ ముచ్చట్లు:**

నాచారం డివిజన్ లో రాఖీ పౌర్ణమి సందర్భంగా డివిజన్ లోని మహిళా నాయకులు కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ నివాసంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు జరుపుకున్నారు. బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ కు వారి సోదరి పద్మ నరసింహ జెల్లా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ మహిళా నాయకురాలు సాయి జన్ శేఖర్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కామేశ్వరి బాలమణి సువర్ణ సుగుణాకర్ రావు ఆదిలక్ష్మి చంద్రశేఖర్ లక్ష్మీ లీల భారతమ్మ భాగ్య అజ్మీరి లతా వాణి తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా కార్పొరేటర్ జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులతో రాఖీ పండగ

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:**



రాఖీ పౌర్ణమి సందర్భంగా కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి దంపతులు, తమ నివాసంలో జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులతో కలిసి పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు స్వర్ణరాజ్ శివమణికి రాఖీలు కట్టారు. అనంతరం ఆయన సతీమణి జుడి రాజ్‌తో కలిసి కార్మికులకు కొత్త బట్టలు, మిఠాయిలు అందజేశారు.

స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ, కాప్రా డివిజన్ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెల్ల ఆత్మీయ బంధాన్ని ప్రతిబింబించే పండుగ రాఖీ బంధన్ అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఈ పండుగను పారిశుధ్య కార్మికులతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉంటుందని అన్నారు. పండుగ రోజున చాలామంది పుట్టింటికి వెళ్లి అన్నా తమ్ముళ్లకు రాఖీలు కడుతుంటే, విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే కార్మిక సోదరీమణులకు అన్నగా రాఖీ కట్టించుకుని, వారికి కొత్త బట్టలు, మిఠాయిలు అందజేయడం ఆనందంగా ఉంటుందని తెలిపారు.



# జర్నలిస్ట్ గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం ఖిల్లా మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శాంత కుమార్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన సత్యనారాయణ వ్రత కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.అనంతరం ఇంటి నిర్మాణానికి సంబంధించిన వివరాలను జర్నలిస్ట్ శాంతకుమారితో అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, ఆగరం ప్రకాష్, రవి నాయక్, బాలకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, మున్నూరు జయకర్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదగిరి, క్యామ రాజు, శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# ఉప్పల్ మినీ శిల్పారామంలో రాఖీ పౌర్ణమి సాంస్కృతిక కార్యక్రమాలు

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:**
రాఖీ పౌర్ణమి సందర్భంగా ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. జ్యోతిర్మయి, తెలంగాణ నాట్యమేళం కళాకారులు విభిన్న నృత్య ప్రదర్శనలు అందించి ప్రేక్షకులను మెప్పించారు. విగ్నేశ్వర వందనం, వందనం వందనం భారతావని, హర హర శంకర, స్వర నర్తనం, గురుబ్రహ్మ, కృష్ణయ్య గోపాల బాల, రామయ్య రామభద్రాయ, పుష్పాంజలి, అదిగో అల్లదిగో, రామ రామ, శివ పార్వతుల ఆనంద తాండవం వంటి అంశాలపై నృత్యాలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో జ్యోతిర్మయి, గాయత్రీ, లాస్య, శివ, హాసిని, చందన, విలాసిని, చతుర్య, శ్రీకృతి, విద్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన విజయశ్రీ, రమేష్ చందర్, శ్రీధర్ రావు, గంజి కరుణాకర్ కళాకారులను అభినందించారు.




# రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో ప్రత్యేక పూజలు

**రామంతపూర్, తెలంగాణ ముచ్చట్లు:**
రామంతపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఇందిరానగర్‌లోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో గాయత్రీ యజ్ఞం, యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని హోమ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, పద్మశాలీలు రాఖీ పౌర్ణమి రోజు ఘనంగా నిర్వహించే గాయత్రీ మంత్ర హోమంలో జంజరాలు మార్చుకోవడం శుభప్రదమని తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొండ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి సిరిసాల విజయ ప్రకాష్, కోశాధికారి కొంగరి బాలచంద్రయ్య, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వనం యాదగిరి, వైస్ చైర్మన్ రాపోలు రామచంద్రం, చింతల సత్యనారాయణ, తిరందాసు శేషయ్య, చిక్క సత్యనారాయణ, దేవాలయ కమిటీ చైర్మన్ వెంకటయ్య, వైస్ చైర్మన్ వర్కాల పెంటయ్య, సకినాల కృష్ణ, రాపోలు రాములు, తిరందాస్ వెంకటేష్, గుర్రం అంబయ్య, ఇమ్మడి శ్రీనివాసులు, ఇమ్మడి శ్రీవాణి, ఉలుగొండ లక్ష్మి, నిరోషా, వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి, రామంతపూర్ పద్మశాలి సంఘం ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఉలుగొండ నారాయణదాసు తదితరులు పాల్గొన్నారు.




# రాఖీ పండుగ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ ప్రభుదాస్

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:**
రాఖీ పండుగ సందర్భంగా మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్‌కు పారిశుధ్య కార్మికులు, బిఆర్ఎస్ మహిళా నాయకులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ఇతర బిఆర్ఎస్ నాయకులకు కూడా రాఖీలు కట్టారు.
కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ, రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్ల ఆత్మీయ బంధాన్ని ప్రతిబింబించే పండుగ అని, తల్లిదండ్రుల తర్వాత అన్నదమ్ముల మధ్య ప్రేమానుబంధాలను వ్యక్తపరిచే ఈ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉల్లెం బాలరాజు, సాయి కుమార్, నిసార్ అహ్మద్ గోరి, భాగ్యమ్మ, భారతీ, రత్నమాల, లక్ష్మి, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి మొదటి బిల్లు అందజేసిన ఎమ్మెల్యే

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు రాజేశ్వరికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రభుత్వం తరఫున మంజూరైన మొదటి ఇందిరమ్మ ఇంటి బిల్లు చెక్కును అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు రాజేశ్వరి మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇల్లు మంజూరు చేయాలంటూ ఎన్నోసార్లు అధికారులు చుట్టూ తిరిగిన పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేడు ఇందిరమ్మ ఇంటి పట్టా సర్టిఫికెట్ నాకు పిలిచి అందజేశారని ఇందిరమ్మ రాజ్యంలో నిజమైన నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇల్లు నిర్మించుకుంటున్న తనకి మొదటి 1 లక్ష రూపాయల బిల్లును ఎమ్మెల్యేనే స్వయంగా వచ్చి అందజేయడం తనకెంతో ఆనందంగా ఉందని ఆమె ఎమ్మెల్యే మేఘారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, ఆగరం ప్రకాష్, రవి నాయక్, బాలకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, మున్నూరు జయకర్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదగిరి, క్యామ రాజు, శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఆనంద్ బాగ్, తెలంగాణ ముచ్చట్లు:**
మల్కాజ్గిరి నియోజకవర్గం ఆనంద్ బాగ్ చౌరస్తాలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని, అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. భక్తి, సత్సంప్రదాయాల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత, రామ్ యాదవ్, మల్కాజ్గిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు హేమంత్ పటేల్, చిన్న యాదవ్, నవీన్ యాదవ్, సురేష్, రాజశేఖర్, శ్రీధర్ వాసు తదితర నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.




# రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన మహిళలు

**మల్కాజ్‌గిరి, తెలంగాణ ముచ్చట్లు:**
రాఖీ పౌర్ణమి సందర్భంగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మహిళలు రాఖీలు కట్టి వేడుకలు నిర్వహించారు. అక్కాచెల్లెళ్ల బంధాన్ని ప్రతిబింబించే ఈ సాంప్రదాయాన్ని సౌభ్రాతృభావంతో జరుపుకున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలు సమాజ అభివృద్ధికి మూలస్తంభాలు అని, వారి రక్షణ, సంక్షేమం తన ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్నారు. రాఖీ పండుగ ఆ బాధ్యతను మరింత గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రేమానుబంధాలు, సహోదరత్వానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి నిలుస్తుందని, దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షాబంధన్ భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని అన్నారు. ప్రజల్లో సహోదరభావాన్ని పెంపొందించే ఈ పండుగను నియోజకవర్గ ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత, రాము యాదవ్, బీఆర్ఎస్ మహిళా నాయకులు శ్రీదేవి, సూలోచన, సరిత, శారద దేవి, పార్టీ కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.




# రాఖీ పర్వదినాన కార్పొరేటర్‌కు రాఖీ కట్టిన సిస్టర్ సౌజన్య

**నాచారం, తెలంగాణ ముచ్చట్లు:**
రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వర్య విశ్వవిద్యాలయం తార్నాక బ్రాంచ్ ఇన్‌చార్జ్ సిస్టర్ సౌజన్య, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ దంపతులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కట్ట బుచ్చన్న గౌడ్‌కు కూడా కార్పొరేటర్ రాఖీ కట్టి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్ల ఆత్మీయ బంధాన్ని ప్రతిబింబించే పండుగ




అని, తల్లిదండ్రుల తర్వాత అన్నదమ్ముల మధ్య ప్రేమానుబంధాలను వ్యక్తపరిచే రక్షాబంధన్‌ను అందరూ జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ సుహాసిని, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సాధన మానసిక దివ్యాంగుల కేంద్రంలో రాఖీ పండుగ వేడుకలు

**నాచారం, తెలంగాణ ముచ్చట్లు:**
సాధన మానసిక దివ్యాంగుల కేంద్రంలో ఎస్.ఎస్.ఎస్ యువసేన ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. యువసేన సభ్యులు అక్కడి పిల్లలతో రాఖీలు కట్టించుకుని, స్వీట్లు పంచుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.ఎస్.ఎస్ యువసేన స్థాపకుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి పిల్లలకు వస్త్రాలు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. సాధన మానసిక దివ్యాంగుల కేంద్రం నిర్వాహకులు మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు పిల్లల్లో స్నేహం మరియు సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.





# ఘనంగా 65వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జనగామ, తెలంగాణ ముచ్చట్లు:**
పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్ పార్టీ జెండా ఎగురవేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ నాయకునిగా ఎదగాలంటే తొలి మెట్టు యువజన కాంగ్రెస్ అని, ఈ వేదిక నుండి ఎంతో మంది ముఖ్యమంత్రులు వెలుగులోకి వచ్చారని అన్నారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ దేశంలో అత్యధిక యువత కలిగిన అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ అని, కరోనా సమయంలో సహాయ కార్యక్రమాల్లో ముందంజలో నిలిచిందని తెలిపారు. అలాగే బీజేపీ నిరంకుశ పాలన, యువత సమస్యలపై నిరంతరం పోరాడుతు




న్న ఏకైక సంఘం యువజన కాంగ్రెస్ అని అన్నారు.

పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్ మాట్లాడుతూ యువత కాంగ్రెస్ కు వెన్నుముక లాంటిదని, రానున్న రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, పెద్దవంగర అధ్యక్షుడు హరికృష్ణ, కొడకండ్ల అధ్యక్షుడు యాకేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, నాయకులు కమ్మగాని శ్రావణ్, శ్రీధర్, అశోక్, పులి వేణు, మధు, భాస్కర్, రవి, హరి చందర్, మహేందర్, వెంకన్న, లోడంగి అశోక్, వినోద్, సురేష్, రాజేష్, బాలెంల ఉమేష్, సంతోష్, సాయి, శిరీష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా ఘనంగా మార్కండేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**జోగులాంబ గద్వాల, తెలంగాణ ముచ్చట్లు:**
రాఖీ పౌర్ణమి సందర్భంగా రాజోలి మండల కేంద్రంలోని భక్త మార్కండేశ్వర స్వామి దేవాలయంలో భద్రావతి సమేత బహునారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకను పద్మశాలి కుల బంధువులు ప్రత్యేకంగా ఆర్గనైజ్ చేసి, తమ కుటుంబ సభ్యులతో కలిసి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు.
మహేష్ దంపతులు, వారి కుమార్తె తేజ, గురుస్వామి భక్తులు, గ్రామ ప్రజలు ఉత్సవాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దారు. ఆలయ అర్చకులు బసవరాజు, మంజునాథ, అడవిస్వామి వేద మంత్రాల నినాదాల మధ్య స్వామివారికి పంచామృతాభిషేకాలు, యజ్ఞోపవీత ధారణ, కళ్యాణోత్సవం నిర్వహించారు.
ఉత్సవం సందర్భంగా పరమపవిత్రమైన తుంగభద్రా నదీ జలాన్ని ప్రత్యేకంగా తెచ్చి స్వామివారికి అభిషేకం చేయడం విశేషం. కార్యక్రమం అనంతరం అన్నదానాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. స్థానిక భక్తులు, దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్త జనులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకున్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక







# రాఖీ పండుగను ఘనంగా నిర్వహించిన మంత్రి సీతక్క

## సిఎం రేవంత్ కు,మంత్రులకు రాఖీ కట్టిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క రాష్ట్ర రాజధానిలో పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. ఉదయం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా హైదరాబాదులో ఉన్న పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ నేతల నివాసాలను



సందర్శించి రాఖీ కట్టారు.
సీతక్క రాకతో నేతల నివాసాలు సోదర భావంతో నిండిపోగా, పండుగ వాతావరణం మరింత ఉత్సాహంగా మారింది. రాఖీ కట్టించుకుంటూ పలువురు నాయకులు "సోదరి సీతక్క" అని ఆప్యాయంగా సంబోధించి, ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "రాఖీ పండుగ మన మధ్య ఉన్న అనుబంధాలను మరింత బలపరుస్తుంది. ఇలాంటి సోదర భావం, పరస్పర గౌరవం ఎల్లప్పుడూ కొనసాగాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.
ప్రజాభవన్‌కి విచ్చేసిన ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్‌కు, అలాగే తన నివాసానికి వచ్చిన నాయకులు, భద్రతా సిబ్బంది, వ్యక్తిగత సిబ్బందికి కూడా సీతక్క రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వెలుగొందాలని ఆమె ఆకాంక్షించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి వారి నివాసంలో కలిసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సిఎంకు తిలకధారణ చేసి, రాఖీ కట్టి, ఆయురారోగ్యాలు, సర్వాంగ సౌఖ్యం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం మిఠాయిలు తినిపించి సోదరభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి రాఖీ పండుగ సోదరుడు,సోదరి అనుబంధానికి ప్రతీక అని, ఇది పరస్పర ప్రేమ, రక్షణ, విశ్వాసానికి సంకేతమని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, సౌభ్రాతృత్వంతో జీవించాలని ఆకాంక్షించారు.



# సిఎం రేవంత్ రెడ్డికి రాఖీలు కట్టిన మహిళా మంత్రులు సీతక్క,సురేఖ

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

రక్షా బంధన్ సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నివాసంలో సందడి నెలకొంది. మహిళా మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క ముఖ్యమంత్రికి రాఖీ కట్టారు. మాజీ మంత్రి గీతా రెడ్డి రాఖీ కట్టి ఆశీర్వదించారు. పలు మహిళా ప్రతినిధులు కూడా రాఖీ కట్టారు.
ఈ వేడుకలో బ్రహ్మకుమారీస్ సోదరీమణులు ముఖ్యమంత్రిని కలిసి రాఖీ కట్టారు. మలక్‌పేట ప్రభుత్వ అంధ బాలికల పాఠశాల విద్యార్థినులు ఆప్యాయంగా రాఖీ కట్టారు.మహిళా



కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత, బీసీ కమిషన్, విద్యా కమిషన్, శిశు సంక్షేమాభివృద్ధి కమిషన్, రైతు



కమిషన్‌లకు చెందిన మహిళా ప్రతినిధులు, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు తో పాటు పలువురు రాఖీ కట్టారు.



# రాఖీ పౌర్ణమి సందర్భంగా కుటుంబ సభ్యులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాఖీ పౌర్ణమి సందర్భంగా తన కుటుంబ సభ్యులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సోదరి రుక్మిణి, మేనల్లుడు అభిమన్యు, తల్లితో కలిసి సోదరి నివాసంలో పండుగను జరుపుకున్నారు. సోదరి రుక్మిణి మంత్రికి రాఖీ కట్టి ఆశీస్సులు తీసుకున్నారు. మంత్రి తన సోదరికి, ఆమె కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# సోదర భావంతో మంత్రికి రాఖీలు

**ఖమ్మం,తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం క్యాంపు కార్యాలయం శనివారం పండుగ వాతావరణంలో కళకళలాడింది. వివిధ రంగాల మహిళలు, గృహిణులు రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సోదర భావంతో రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.
రాఖీ పండుగ అనేది సోదర-సోదరీమణుల అనుబంధానికి, ఆప్యాయతకు ప్రతీక అని మంత్రి అభిప్రాయపడ్డారు. అన్నగా ఆడబిడ్డలకు అండగా ఉంటానని చెప్పారు. ఈ సందర్భంగా మహిళలు "మీరు మా సోదరుడే కాక, మా కుటుంబానికి అండ" అని స్పందించారు. మహిళలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.తరువాత ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరిగిన శుభకార్యక్రమాలలో పాల్గొన్నారు. అక్కడ కూడా మహిళలు రాఖీలు కట్టి పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు.







# కేసీఆర్ నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నివాసం ప్రగతిభవన్‌లో రాఖీ పౌర్ణమి వేడుకలు శనివారం సంప్రదాయబద్ధంగా జరిగాయి. ఈ సందర్భంగా కేసీఆర్‌కు ఆయన అక్కలు లక్ష్మీబాయి, జయమ్మ, అలాగే చెల్లెలు వినోదమ్మ రాఖీలు కట్టి, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆశీర్వదించారు.
కుటుంబసభ్యుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ వేడుకలో అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న మమకారం, అనుబంధం స్పష్టంగా ప్రతిఫలించింది. రాఖీ కట్టిన తర్వాత సాంప్రదాయ పద్ధతిలో తిలకధారణ, మిఠాయిల విందు, బహుమతుల అందజేత వంటి కార్యక్రమాలు జరిగాయి.
రాఖీ పౌర్ణమి పండుగ అనుబంధం, పరస్పర రక్షణ భావనకు ప్రతీక అని కేసీఆర్ ఈ సందర్భంలో పేర్కొన్నారు. కుటుంబ బంధాలను మరింత బలపరచడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. వేడుకలకు కేసీఆర్ కుటుంబ సభ్యులు, ఆత్మీయులు హాజరయ్యారు.





# మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఇంట్లో ఘనంగా రాఖీ వేడుకలు

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**

స్టేషన్ ఘనపూర్‌లో రక్షాబంధన్ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం రాఖీ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నివాసంలో సోదరీమణులు ఆయనకు రాఖీ కట్టి, ఆయురారోగ్యాలతో కలసి ఉండాలని ఆశీర్వదించారు. రాజయ్య కూడా సోదరీమణుల సుభిక్షం, సంతోషం కోసం ఆకాంక్షిస్తూ ఆశీర్వచనాలు అందించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాఖీ కేవలం ఒక దారమేకాదు, సోదరుడు సోదరీమణుల భద్రత, గౌరవం కోసం ఎప్పటికీ అండగా ఉంటానని ఇచ్చే వాగ్దానం అని పేర్కొన్నారు. సమాజంలో సోదర-సోదరీ బంధం పవిత్రమైనదిగా, బలమైనదిగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి ఫాతిమా మేరీ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వేడుకలో సంతోష భరిత వాతావరణం నెలకొంది.





### నేడు ములుగు జిల్లాలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులు

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

ములుగు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించేందుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క నేడు ములుగు జిల్లాకు రానున్నారు.

**పర్యటన వివరాలు**

ఆదివారం మధ్యాహ్నం 3:45 గంటలకు కన్నాయి గూడెం మండలం, తుపాకుల గూడెం హెలిప్యాడ్‌కు చేరుకోవడం.
మధ్యాహ్నం 3:50 గంటలకు సమ్మక్క సాగర్ బ్యారేజ్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలన.
అనంతరం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై ఇంజనీర్లతో మంత్రుల సమీక్ష సమావేశం.

# ఎంపీ ఈటెల రాజేందర్‌కు రాఖీ కట్టిన చిన్నారి శ్లోక నందిని

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:**

రాఖీ పండుగ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం మీర్పాట్ హెచ్ బి కాలనీ డివిజన్ బిజెపి అధ్యక్షులు మునుగంటి రామ్ ప్రదీప్ కుమార్తె చిన్నారి మునుగంటి శ్లోక నందిని, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కి వారి నివాసంలో రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ రక్ష బంధన్ వేడుకలు సోదర భావానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ కు ఎంతో ప్రాధాన్యం ఉంది. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడతాయని ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని అన్నారు.



తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# రాఖీ పౌర్ణమి వేడుకల్లో శాసనసభాపతి

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌కు సోదరీమణులు రాఖీలు కట్టారు.ఉదయం బంజారా హిల్స్‌లోని అధికార నివాసానికి వచ్చిన అక్కలు ఉదయరాణి, శోభ, రేణుక మరియు చెల్లెలు వీణారాణి, ప్రియదర్శిని రాఖీలు కట్టి మిఠాయి తినిపించారు.ఈ సందర్భంగా ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాఖీ పండుగ అక్కాతమ్ముడు, అన్నాచెల్లెలు అనుబంధానికి ప్రతీక అని, ఈ పండుగ సందర్భంగా ఆడబిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

రాఖీ పౌర్ణమి సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సోదర భావంతో ఆయనకు రాఖీలు కట్టి, శుభాకాంక్షలు తెలిపారు. తమ్ముళ్లకు అక్కాచెల్లెళ్ళ మమకారాన్ని ప్రతిబింబించే ఈ పండుగను పురస్కరించుకుని, మహేష్ కుమార్ గౌడ్‌కు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, విజయాలు చేకూరాలని మహిళా నాయకులు ఆకాంక్షించారు. పండుగ సందర్భంలో పార్టీ మహిళా విభాగం నాయకులు కుటుంబ సమేతంగా హాజరై ఆనందాన్ని పంచుకున్నారు. సోదరసోదరి బంధం సమాజంలో పరస్పర మమకారం, రక్షణ భావనకు చిహ్నమని మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.







# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం,తెలంగాణ ముచ్చట్లు:**

శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పలు వివాహాలు, నిశ్చితార్థాలు, పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతగిరి మండలం శాంతినగర్‌లోని ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్‌లో నేలకొండపల్లి చెరువుమాధారం గ్రామానికి చెందిన ఈవూరి రామిరెడ్డి కుమారుని వివాహానికి, సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో తిరుమలాయపాలెం ఏలువారిగూడెం గ్రామానికి చెందిన నంద్యాల శ్యామసుందర్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరయ్యారు.ఖమ్మం సూర్యతేజ ప్రైమ్ హోటల్‌లో సాంబశివ రెడ్డి మనుమడు నిశ్చితార్థం, గోపాలపురం గ్రామంలో బాణోత్ వెంకన్న కుమార్తె వివాహం, రఘునాథపాలెం వి. వెంకటాయపాలెంలో ఇటీవల వివాహం అయిన ధరావత్ శంకర్ నాయక్ కుమార్తె దంపతులను ఆశీర్వదించారు.



పెనుబల్లి మండలంలో జన్నారెడ్డి నర్సింహారెడ్డి భార్య మరణం, దమ్మపేట మందాలపల్లిలో సాయిల నర్సింహారావు తండ్రి మరణం పట్ల కుటుంబాలను పరామర్శించారు. అదే మండలంలోని వినాయక ఫంక్షన్ హాల్‌లో జెట్టి బాబూరావు కుమారుని వివాహానికి హాజరయ్యారు.పాల్వంచ ప్రశాంత్ కాలనీలో తుమ్మల శివారెడ్డి కుమారుని వివాహం, సీతారాంపట్నంలో మేదరమెట్ల వెంకటేశ్వర్లు మరణం పట్ల పరామర్శ, లక్ష్మీదేవిపల్లి లోతువాగులో అనారోగ్యంతో ఉన్న తూము చౌదరిని పరామర్శ, చుంచుపల్లి విద్యానగర్ కాలనీలో కోనేరు చిన్ని మేనత్త మరణం పట్ల సంతాపం తెలిపారు.వైరా శబరి గార్డెన్స్‌లో చావా శ్రీనివాసరావు కుమారుని వివాహ రిసెప్షన్, ఖమ్మం లక్ష్మీ గార్డెన్స్‌లో మూలగండ్ల రమేష్‌కుమార్తె వివాహం, స్వర్ణభారతి కళ్యాణమండపంలో బత్తుల బసవయ్య కుమార్తె వివాహ విందులో పాల్గొన్నారు.

# ఘనంగా పద్మశాలీల జంజిరాల పౌర్ణమి వేడుకలు

**జనగామ,తెలంగాణ ముచ్చట్లు:**



జంజిరాల పౌర్ణమి (నూలు పోగు పౌర్ణమి) సందర్భంగా సోమవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో పద్మశాలీలు భక్త మార్కండేయ మహర్షికి సమర్పించే పట్టు వస్త్రాలను పెనుగొండ రమేష్, చిలుకమారి ఉప్పలయ్య ఇంటి నుండి బ్యాండ్ మేళాలతో గుడివాడ చౌరస్తాలోని ఓంకారేశ్వర ఆలయం (పంచగుళ్ల) వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు.

తరువాత ఆలయ అర్చకులు గంగు దీపక్ శాస్త్రి భక్త మార్కండేయ స్వామికి పంచామృతాభిషేకం, గణపతి హోమం, యజ్ఞోపవిత ధారణ నిర్వహించారు. అనంతరం పద్మశాలీలు జంజిరాలను యజ్ఞోపవిత ధారణ చేసి, గాయత్రీ మంత్రం, షోడశ ఉపచార పూజ, మార్కండేయ పూజలతో భక్తి శ్రద్ధలతో ధరించారు. పవిత్రమైన నూలు పౌర్ణమి, రక్షా బంధన్‌ను పట్టణ పద్మశాలీలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడారపు సుధాకర్, చిలుకమారి వెంకటేశ్వర్లు, చిదురాల ఎల్లయ్య, కూరపాటి సుదర్శన్, చిలుకమారి సోమేశ్వర్, చిదురాల మార్కండేయ, చిలుకమారి వరప్రసాద్, కాటబత్తిని సోమేశ్వర్, వైట్ల పుండరీకుడు, పెనుగొండ వెంకటేశ్వర్లు, మేడారపు రామస్వామి, మేడారపు సోమనారాయణ, గజ్జెలి వెంకన్న, వల్లాల గౌరయ్య, ఎనగందుల శ్రీనివాస్, గూడెల్లి సోమశేఖర్, ఉపేందర్, చిలుకమారి రమేష్, వైట్ల శ్రీహరి, సత్యం, చిలుకమారి సమ్మయ్య, పెనుగొండ గౌరయ్య, సోమనాదం, ఉప్పలయ్య, వల్లాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీ విస్తరణ

యూకే కేంద్రంగా ఉన్న ఒరాకిల్ భాగస్వామ్య సంస్థ ఈయాప్‌సిస్, హైదరాబాద్‌లో తన గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను విస్తరించింది. ప్రస్తుతం ఉన్న 200 మంది ఉద్యోగుల సంఖ్యను వచ్చే రెండు సంవత్సరాల్లో 500కి పెంచే లక్ష్యాన్ని సంస్థ ప్రకటించింది. ఈ కొత్త కేంద్రాన్ని తెలంగాణ ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు ప్రారంభించారు.



ఈ విస్తరణలో భాగంగా 400 సీట్ల సామర్థ్యంతో కూడిన ఆధునిక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఒరాకిల్ క్లౌడ్, ఈఆర్‌పీ, ఏఐ, ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫర్మేషన్ సేవల కోసం ఇది ఆసియాపసిఫిక్ , యూరప్‌మిడిల్ ఈస్ట్ ఆఫ్రికా, నార్త్ అమెరికా ప్రాంతాలకు వ్యూహాత్మక కేంద్రంగా పనిచేస్తుంది.

ఏఐ/ఎంఎల్ ఇంజనీర్లు, ఈఆర్‌పీ కన్సల్టెంట్లు, సొల్యూషన్ ఆర్కిటెక్టులు వంటి నైపుణ్యాల ఉద్యోగాలు సృష్టించనున్నట్లు ఈయాప్‌సిస్ సంస్థ తెలిపింది. స్థానిక ప్రతిభను అభివృద్ధి చేసేందుకు అప్‌స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌లలో పెట్టుబడులు పెడుతున్నట్లు పేర్కొంది.

"ఈ కేంద్రం మా గ్లోబల్ వృద్ధి ప్రయాణంలో కీలక మైలురాయి" అని ఈయాప్‌సిస్ ఛైర్మన్ ప్రవీణ్ రెడ్డి బద్దం అన్నారు. "ప్రపంచ దృష్టితో ఆలోచించి, స్థానికంగా అమలు చేసే బృందాన్ని నిర్మిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. ఈ ఈయాప్‌సిస్ కంపెనీ వివిధ సంస్థలకు ఒరాకిల్ సాఫ్ట్‌వేర్‌తో సిస్టమ్స్ ఇంటిగ్రేషన్ సేవలు అందిస్తుంది.

# ప్రధాని మోదీ, రాష్ట్రపతి ముర్ము రాఖీ శుభాకాంక్షలు

దేశవ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు జరుగుతున్నాయి. అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ములకు రాఖీలు కడుతూ, తీపి తినిపిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రపతి ముర్ము తన 'ఎక్స్'ట్వీట్‌లో.. రక్షా బంధన్ శుభ సందర్భంగా, భారతదేశంతోపాటు విదేశాలలో నివసిస్తున్న తోటి పౌరులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను' అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ 'ఎక్స్'లో 'రక్షా బంధన్ ప్రత్యేక సందర్భంగా శుభాకాంక్షలు' అని రాశారు.



# మరో వందేభారత్‌కు ప్రధాని మోదీ పచ్చజెండా..

భారతదేశపు అత్యంత దూరం ప్రయాణించే తొలి వందే భారత్ రైలును ప్రధాని మోదీ మహారాష్ట్రలో ప్రారంభించనున్నారు. ఈ వందే భారత్ రైలు మొత్తం 881 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేస్తుంది. ఈ రైలుకు మొత్తం 10 స్టాప్‌లు ఉంటాయి. సగటున 73 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది.



నాగ్‌పూర్‌లోని అజ్ని పూణే మధ్య దీర్ఘ దూరం నడిచే వందే భారత్ రైలు మహారాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఇది రాష్ట్రంలోని 12వ వందే భారత్ రైలుగా నిలవనుంది. ఆగస్టు 10న ప్రధాని నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభించనున్నారు. రైలు నంబర్లు 26101/26102. ఆగస్టు 11 నుండి పూణే స్టేషన్ నుండి, ఆగస్టు 12 నుండి అజ్ని స్టేషన్ నుండి తన సాధారణ సేవలను ప్రారంభించనుంది. ఈ రైలు వారానికి ఆరు రోజులు రాకపోకలు సాగించనుంది.

మహారాష్ట్రలోని ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు,సాధారణ ప్రయాణాలు సాగించేవారికి ఈ రైలు ప్రయోజనకరంగా ఉండనుంది. ఈ రైలు వార్ధా, బద్నేరా, అకోలా, షెగావ్, భూసావల్, జల్గావ్, మన్మాడ్, కోపర్గావ్, అహ్మద్ నగర్ , దౌండ్ కార్డ్ స్టేషన్లలో ఆగనుంది. ఎనిమిది కోచ్‌లతో.. ఒక ఎగ్జిక్యూటివ్ చైర్ కార్, ఏడు స్టాండర్డ్ చైర్ కార్లు, మొత్తం 590 మంది ప్రయాణీకులకు కూర్చునేందుకు ఈ రైలు అవకాశం కల్పిస్తుంది.



# తెలంగాణలో ఫుడ్, టూరిజం స్టార్టప్‌లకు ఊతం

రాష్ట్రంలో ఫుడ్, టూరిజం స్టార్టప్ లకు ఊతమిచ్చే కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరించింది. ఆగస్టు ఫెస్ట్ కార్యక్రమంలో తెలంగాణ కలినరీ అండ్ ఎక్స్ పీరియన్షియల్ టూరిజం యాక్సిలరేటర్ ను పర్యాటక శాఖ కార్యదర్శి జయేశ్ రంజన్, టీజీఐసీ సీఈవో మెరాజ్ ఫహీమ్, ఎన్ ఐసీఈ కో ఫౌండర్ సంజయ్ ఆనంద రామ్ ఆవిష్కరించారు.

తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టీజీఐసీ), నైస్‌ఆర్గ్, కలినరీ లాంజ్ ఆధ్వర్యంలో ఆరు నెలల పాటు సాగే ఈ కార్యక్రమం తెలంగాణ సాంస్కృతిక వారసత్వంలో పాతుకుపోయిన వ్యాపారాలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందించేందుకు దోహదపడుతుంది.

స్టార్టప్ లకు నిపుణుల మార్గదర్శకత్వం, మార్కెట్ యాక్సెస్, నైస్‌ఆర్గ్ ఇన్వెస్టర్ నెట్ వర్క్ ద్వారా ఫండ్ రైజింగ్ సపోర్ట్ లభిస్తుంది. తెలంగాణ ఆహార, పర్యాటక అనుభవాలను ప్రోత్సహించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి, సాంస్కృతిక వ్యవస్థాపకతకు రాష్ట్రాన్ని ప్రపంచ గమ్యస్థానంగా నిలబెట్టడానికి ఈ చొరవను రూపొందించారు.

ఈ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ స్థానిక వారసత్వాన్ని ఆర్థిక అవకాశంగా మారుస్తుందని, సంప్రదాయాన్ని సృజనాత్మకతతో మిళితం చేసి ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని అధికారులు చెబుతున్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# ఈ జ్యూసుతో బీపీని కంట్రోల్ చేయవచ్చు

మనలో చాలా మంది రక్తపోటు సమస్యతో బాధ పడుతున్నారు. బీపీ, షుగర్, థైరాయిడ్.. ఈ వ్యాధులన్నీ, ఒక్కసారి వస్తే.. జీవితాంతం వారిని ఇబ్బంది పెడతాయి. సరైన పోషకాహారం ద్వారా మనం వాటిని నియంత్రించాలి. రక్తపోటు మరింత పెరగకుండా నిరోధించే ఈ జ్యూస్ లను తీసుకోవాలి. అవేంటో ఇక్కడ చూద్దాం.. రోజూ 250 మి.లీ బీట్‌రూట్ జ్యూస్‌ని తీసుకుంటే అధిక రక్తపోటు సమస్యను క్రమంగా తగ్గించుకోవచ్చు. కొన్ని నివేదికలు ప్రతిరోజూ బీట్‌రూట్ జ్యూస్‌ని తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నాయి. వీటిలో నైట్రిక్ ఆక్సైడ్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో కలిసిపోయి రక్తపోటును తగ్గిస్తుంది. ఇతర పండ్ల రసాలతో కలిపినప్పుడు, బీట్‌రూట్ జ్యూస్ హైడ్రేటింగ్ డ్రింక్‌గా మారుతుంది. రోజూ ఒక యాపిల్ తింటే డాక్టర్ ని కలవాల్సిన అవసరం లేదని చాలా మంది అంటున్నారు. కాబట్టి, మీ రక్తపోటు సమస్యను తగ్గిస్తుంది. యాపిల్ జ్యూస్‌లో పాలీఫెనాల్స్ , ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఫ్లేవనాయిడ్స్ రక్తనాళాలను సడలిస్తాయి. యాపిల్స్‌లోని పొటాషియం శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది.

# అవిసె గింజలు.. ఉపయోగాలెన్నో!



వేసవికాలం వచ్చిందంటే ముందుగా గుర్తొచ్చేది అవిసె గింజలే.. వీటిని వేసవి కాలం వచ్చింది అంటే చాలామంది తినడానికి, తాగడానికి ఉపయోగిస్తారు.. ఈ మధ్యకాలంలో మరీ ముఖ్యంగా అవిసె గింజలను డైట్ లో కూడా చేర్చుకుంటున్నారు.పోషకాలకు పవర్ హౌస్ లాంటివి అవిసె గింజలు.. వీటిల్లో ఫాస్ఫరస్ , ఐరన్, మెగ్నీషియం, కాపర్ , సెలీనియం, జింక్, ఫోలేట్ , ఫైబర్, విటమిన్ బి, ప్రోటీన్ , ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ , యాంటీ ఆక్సిడెంట్ ఇలా ఎన్నో పోషకాలు మనకు అవిసె గింజల్లో ఉంటాయి.. ఆరోగ్యం విషయంలో ఇది ఒక అద్భుతమైన వనరు అని చెప్పవచ్చు.. ముఖ్యంగా అవిసె గింజలను రాత్రి నీటిలో నానబెట్టి ఉదయాన్నే తీసుకుంటే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. ఇందుకోసం ముందుగా ఒక గ్లాస్ తీసుకొని అందులో ఒక టేబుల్ స్పూన్ అవిసె గింజలు వేసి వాటర్ తో రెండుసార్లు శుభ్రం చేయాలి.. ఆపై గ్లాస్ నిండా వాటర్ పోసుకొని.. మూత పెట్టి రాత్రంతా నానబెట్టాలి.. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నానబెట్టుకున్న అవిసె గింజలను నీటితో సహా తీసుకోవాలి. ఇక అవిసె గింజల్లో ఫైబర్ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది.. ఆకలి కోరికను అణిచివేస్తాయి.. అవిసె గింజలు తినడం వల్ల అధిక బరువు ఊబకాయం వంటి సమస్య ఉన్నవారు త్వరగా బరువు తగ్గవచ్చు . మీరు కూడా అధిక బరువుతో బాధపడుతున్నట్లయితే ఈ చిట్కాని పాటిస్తే చాలా చక్కని ఉపయోగాలు ఉంటాయి. ఒక అధిక బరువే కాదు మలబద్ధకం సమస్యతో బాధపడే వారు కూడా అవిసె గింజలను తీసుకోవచ్చు..ఈ గింజలను నీటిలో నానబెట్టి ఉదయాన్నే తీసుకోవడం వల్ల అధిక బరువుతో పాటు మలబద్ధకం సమస్య కూడా దూరం అవుతుంది.. జీర్ణ వ్యవస్థ కూడా చురుగ్గా పనిచేస్తుంది.

# మేడిపండు తినడం వల్ల ఆ సమస్యలు దూరం..!!



మన పూర్వీకుల నుంచి మేడి పండు చెట్టుకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తూ ఉండేవారు.. ఆయుర్వేదంలో కూడా ఈ చెట్టుకి పండుకి మంచి ప్రాధాన్యత కలిగి ఉంది.. ముఖ్యంగా వీటి బెరడులు, పాలు, పండ్లు కూడా ఎన్నో ఆరోగ్య సమస్యలను సైతం దూరం చేస్తాయి.ఎన్నో రకాల మందులుగా కూడా వీటిని ఉపయోగిస్తూ ఉన్నారు.. ముఖ్యంగా ఫైల్స్ సమస్య తో ఇబ్బంది పడేవారు మేడిపండు ద్వారా వాటికి చెక్ పెట్టవచ్చు..మేడిపండు నుండి పండు, పాలు, పొడి రూపంలో కూడా వీటిని ఉపయోగించుకోవచ్చు.. ఈ పండు తో పాటు చెట్టు బెరడు పాల వల్ల కూడా చాలా ప్రయోజనాలు కలిగి ఉంటాయని నిపుణులు వెల్లడిస్తున్నారు. ముఖ్యంగా హేమరాయిడ్స్ తో ఇబ్బంది పడుతున్న వారికి గాయాలు అయితే రక్తస్రావం అవుతుంది.. కాబట్టి కాస్త తడి దూది పైన మేడిపండు కాయ నుంచి వచ్చిన పాలను పూసి ఆ గాయాల పైన ఉంచితే ఉపశమనం లభిస్తుంది. నోటి పుండ్లతో బాధపడేవారు మేడిపండు చెట్టు నుంచి బెరడు తో తయారుచేసిన కషాయాన్ని తాగడం వల్ల మంచి ఫలిస్తుంది.. ఎవరికైనా విరేచనాలతో ఇబ్బంది పడుతుంటే మేడిపాలను 8 నుంచి 10 చుక్కలు నీటిలో కలుపుకొని తాగడం వల్ల వాటి నుంచి బయటపడవచ్చు. మూత్ర సంబంధిత రుగ్మాలతో ఇబ్బంది పడేవారు రోజుకు రెండు చొప్పున మేడిపండ్లను తింటే చాలా ప్రయోజనం కలుగుతుందట.. మధుమేహ వ్యాధి గ్రహస్తులు మేడి పనులను ఎండబెట్టి లోపల ఉండే గింజలను తీసి పొడిగా చేసుకొని.. ఆ పొడితో కలుపుకొని పాలు తాగడం వల్ల చాలా మేలు జరుగుతుంది. ఎవరైనా బలహీనతతో ఇబ్బంది పడేవారు మాగిన మేడి పనులను జ్యూస్ చేసుకుని తాగడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి.. అయితే ఎక్కువగా మేడి పనులు తినడం వల్ల కూడా కడుపులో నులిపురుగులు పెరిగా అవకాశం ఉంటుంది. మేడిపండ్లు చూడడానికి తినడానికి రుచిగానే అనిపిస్తాయి.. ఇవి దొరకని వారు అంజీర పండు తిన్న మంచిదే..



# ఆరోగ్యంగా ఉండాలంటే ఎంత నీరు తాగాలి?

దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండలు మండటం మాత్రమే కాదు మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందట.అందుకే ఈ సమయంలో శరీరాన్ని డీహైడ్రేట్ గా ఉంచుకోవాలి. అందుకోసం ప్రతి రోజూ తగినంత నీరు తాగాలి. నీటితో శరీరాన్ని డీహైడ్రేషన్ సమస్యను నివారించుకోవచ్చు. అయితే సీజన్ ను బట్టి నీటిని సేవించాలట. శీతాకాలంలో తక్కువ నీరు తీసుకోవడం వల్ల కూడా బాడీ హైడ్రేట్ గా ఉంటుంది. కానీ వేసవిలో మాత్రం చాలా నీరు అవసరం. అయితే నీరు శరీరానికి ఎంత అవసరం? ఎప్పుడు ఎక్కువ తీసుకోవాలి? ఎప్పుడు తక్కువ తీసుకోవాలి అనే వివరాలను కూడా పరిశీలిద్దాం. వేసవిలో ప్రతి ఒక్కరూ హైడ్రేటెడ్ గా ఉండాలంటే ప్రతిరోజూ కనీసం 2.5 నుంచి 3 లీటర్ల వరకు నీటిని తీసుకోవాలట. అంతేకాదు కిడ్నీలో రాళ్లు వంటి సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చట.ప్రతిరోజు తగినన్ని నీటిని తీసుకోవడం వల్ల రాళ్ల సమస్య వచ్చే సమస్యనే ఉండదంటున్నారు యూరాలజిస్టులు. నీటి కొరత ఉంటే ఎలక్ట్రోలైట్ సమతుల్యత దెబ్బతింటుందట. వీటిన్నింటిని నివారించాలంటే మీరు ఎక్కువ నీరును తీసుకోవాల్సిందే. శరీరంలో ఉన్న వ్యర్థ పదార్థాలను మూత్రం రూపంలో తొలగించడంలో సహాయపడుతుంది నీరు. అందుకే అవసరాన్ని బట్టి నీరు తీసుకోవాలి అంటున్నారు నిపుణులు. కిడ్నీలో రాళ్ల సమస్యలు ఉంటే మరింత ఎక్కువ నీటిని సేవించాలట. వేసవిలో కేవలం నీరు తాగితే మాత్రమే సరిపోదట. సీజన్ కు అనుగుణంగా ఆహారం కూడా తీసుకోవాలి. వేసవిలో ప్రజలు ద్రవపదార్థాలను చేర్చుకోవాలి. దీనివల్ల శరీరంలో ద్రవాల పరిమాణం సమతుల్యంగా ఉంటుంది. దీనివల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

# నోటి బ్యాక్టీరియాతో పెద్ద పేగు క్యాన్సర్

పెద్ద పేగు క్యాన్సర్‌కు అసలు కారణం నోటిలోని బ్యాక్టీరియానే అని శాస్త్రవేత్తలు తెలిపారు. ఇప్పటికే నోటి శుభ్రత విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, లేకపోతే ఇది అనేక అనారోగ్య సమస్యలకు కారణం అవుతుందని వైద్యులు హెచ్చరించారు.కాగా నోటిని శుభ్రంగా ఉంచుకోకపోతే, నోట్లో బ్యాక్టీరియా ఫామ్ అయ్యి, పెద్ద పేగు క్యాన్సర్ తయారవుతుందంట. అమెరికాలోని ఫ్రెడ్ హచ్ క్యాన్సర్ సెంటర్ పరిశోధకులు చేసి అధ్యయనంలో నోటి శుభ్రత పాటించని వారిలో పెద్ద పేగు క్యాన్సర్ ఉన్నట్లు, వారి కణితుల్లో నోటి బ్యాక్టీరియా ఉన్నట్లు వారు గుర్తించినట్లు తెలిపారు. అంతే కాకుండా సూక్ష్మజీవి నోటి నుంచి గట్ ?లోకి ఎలా వెళ్తోంది, ఇది క్యాన్సర్ పెరుగుదలకు ఎలా కారణమవుతుందనే విషయాలను వారు కనుగొన్నారు. ఇక నోటి బ్యాకీరియా లేని వారితో పోలిస్తే ఉన్న వారిలో రోగనిరోధక శక్తి చాలా తక్కువగా ఉన్నట్లు, ఇది వారి గట్‌పై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వారు పేర్కొన్నారు. అందువలన క్యాన్సర్‌కు చెక్ పెట్టాలంటే నోటిని శుభ్రంగా ఉంచుకోవాలని చెబుతున్నారు వైద్యులు. ఇక ఇండియాలో ఈ క్యాన్సర్ కేసులు ఎక్కువగా ఉన్నట్లు వారు తెలిపారు. ఈ పెద్ద పేగు క్యాన్సర్? ఇండియాలోని ఉన్న మొదటి పది క్యాన్సర్‌లలో ఇదొక్కటి అంట. ఇక దీని గురించి అంతగా భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, దీనికి అనేక చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయి, స్క్రీనింగ్ పద్ధతులు ద్వారా సమస్యను తగ్గించి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు అంటున్నారు వైద్యులు.





# జీలకర్ర వాటర్ తీసుకుంటే ఏమౌతుందో తెలుసా?

చాలా మందికి ఉదయం లేవగానే పొట్ట నొప్పినట్లుగా , ఉబ్బినట్లుగా, రాత్రి తిన్న ఆహారం అరగనట్లుగా భావిస్తూ ఉంటారు. అలాంటివారు పరగడుపున జీలకర్ర తినడం అలవాటు చేసుకోవాలి. వీటిని తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. ఖాళీ కడుపుతో తినేటప్పుడు రోజంతా ఆహారాన్ని మరింత ప్రభావవంతంగా విచ్ఛిన్నం చేస్తాయి. కడుపు ఉబ్బరం సమస్యలకు పూర్తిగా చెక్ పెట్టేస్తాయి. కొందరికి కడుపులో యాసిడ్ ఫామ్ అయినట్లుగా అనిపించిన ఇబ్బంది పెడుతూ ఉంటుంది. ఎసిడిటీ సమస్యతో బాధపడేవారు ఎవరైనా ఈ జీలకర్రను తమ ఆహారంలో భాగం చేసుకుంటే సరిపోతుంది. ఖాళీ కడుపుతో వాటిని తీసుకోవడం ద్వారా, మీరు ఎసిడిటీ ఆ అసౌకర్య భావాలకు వీడ్కోలు చెప్పవచ్చు. రోగనిరోధక శక్తి: జీలకర్రతో రోగనిరోధక శక్తిని కూడా పెంచుకోవచ్చు, ఈ చిన్న మూలకాలు మీ శరీరం , సహజ రక్షణను బలోపేతం చేయడంలో సహాయపడే రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలకంగా పని చేస్తాయి. ఖాళీ కడుపుతో జీరా గింజలతో చేసే వాటర్ ను తీసుకోవడం వలన రోగనిరోధక వ్యవస్థను బలంగా మార్చుకోవచ్చు.అంతేకాకుండ చాలా మంది శరీరాన్ని డీటాక్సిన్ చేయడానికి మార్కెట్లోని ఏవేవో డ్రింక్స్ తాగుతూ ఉంటారు. అలా కాకుండా జీలకర్ర ఈ విషయంలో చాలా అద్భుతంగా పని చేస్తుంది.వీటిని నీటిలోమరిగించి ఖాళీ కడుపుతో తీసుకున్నప్పుడు టాక్సిన్స్‌ను తొలగించే అద్భుతంగా పని చేస్తుంది. మీరు పునరుత్తేజిత అనుభూతిని కలిగి ఉంటారు. రోజూ ఈ డ్రింక్ తాగాలనే కోరిక కూడా కలుగుతుంది. బరువు తగ్గిస్తుంది: మీరు బరువు తగ్గాలి అనుకుంటే , ఈ సమయంలో మీకు జీలకర్ర బాగా ఉపయోగపడుతుంది. జీలకర్ర మీ జీవక్రియను పెంచుతుంది. ఖాళీ కడుపుతో తీసుకున్నప్పుడు రోజంతా కేలరీలను మరింత ప్రభావవంతంగా బర్న్ చేయడం మీ శరీరానికి సాధ్యపడుతుంది. బరువు తగ్గడతంలో సహాయపడుతుంది. చాల మంది తెలియక బరువు తగ్గడానికి ఎన్నో రకాలైన ప్రయత్నాలు చేస్తుంటారు . కానీ అలా చేయకుండా జీలకర్రవాడుకోవడం చాల మంచిది

# ఉల్లిపాయలు తింటే ఆ అవయవాలకు చాలా మంచిది..!

ఉల్లిపాయలు లేకుండా ఏ కూరలు వండుకోరు. ఉల్లిపాయ కూరలో వేస్తేనే రుచికరంగా ఉంటుంది. ముఖ్యంగా ఉల్లిపాయను రసంలో కానీ, పెరుగులో వేసుకుని ఎక్కువ తింటుంటారు. ఇదిలా ఉంటే.. ఉల్లిపాయలు తినడం ద్వారా శరీరంలోని కొన్ని భాగాలకు చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే బయోయాక్టివ్ లక్షణాలు శరీరంలోని కొన్ని అవయవాల పనితీరును మెరుగుపరుస్తాయి.. అంతేకాకుండా వాటి కణాలను పెంచుతాయి. అంతే కాకుండా.. ఉల్లిపాయలో ఉండే సల్ఫర్, జింక్ సమ్మేళనం విభిన్నంగా పని చేస్తుంది. దీంతో.. అనేక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. 1. కాలేయం: ఉల్లిపాయ తినడం వల్ల శరీరంలోని రెండు భాగాలకు చాలా మేలు జరుగుతుంది. ముందుగా కాలేయానికి చాలా మంచిది. ఉల్లిపాయ తినడం వల్ల కాలేయ కణాల పనితీరును వేగవంతం చేస్తుంది. చీIన నివేదిక ప్రకారం.. ఈ సల్ఫర్ అధికంగా ఉండే కూరగాయ కాలేయ కణాలలో మంటను తగ్గిస్తుంది. తరువాత అది కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది. అంతే కాకుండా.. ఉల్లిపాయ కొవ్వు కాలేయ సమస్యను నియంత్రించడంలో సహాయపడుతుంది. దానిలో ఉండే బయోయాక్టివ్



సమ్మేళనాలు కొవ్వు లిపిడ్‌లను తగ్గించి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. 2. చిన్న ప్రేగు: చిన్న ప్రేగు సమస్యలకు ఉల్లిపాయల వినియోగం చాలా రకాలుగా ఉపయోగపడుతుంది. ఇది ప్రీబయోటిక్స్ లాగా పనిచేస్తుంది. ఇందులో.. గట్ మైక్రోఫ్లోరాకు ఆహారంగా ఉపయోగపడే ఆహారాలు కలిగి ఉంటాయి. ఉల్లిపాయలు.. చిన్న ప్రేగులలో మంచి బ్యాక్టీరియాను ప్రోత్సహించడానికి ప్రీబయోటిక్స్ ఉపయోగం పనిచేస్తుంది. ఇది ప్రేగుల పనితీరును మెరుగుపరుస్తుంది. అంతే కాకుండా.. ఉల్లిపాయలో ఒక ప్రత్యేక విషయం ఉంది.. ఉల్లిపాయ తినేటప్పుడు ఇది ఫ్రక్టాన్స్‌గా పనిచేస్తుంది.. ఇది ప్రేగు కార్యకలాపాలను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి, ఈ రెండు అవయవాలు ఆరోగ్యంగా ఉండాలంటే ఉల్లిపాయను తినాలి.

